



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

అరకొరగా అమలు..!

- విద్యా హక్కు చట్టం అమలులో ప్రయివేట్ యాజమాన్యాల నిర్లక్ష్యం - ఉచిత సీట్లు ఇవ్వడానికి వెనకడుగు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

విద్యా హక్కు చట్టం అరకొరగా అమలవుతోంది. చట్టం అమలులో ప్రయివేట్ యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఉచిత సీట్లు ఇవ్వడానికి వెనకడుగు వేస్తున్నాయి. ఫలితంగా పేదలకు ప్రయోజనాలు అందడం లేదు...



బడుగు, బలహీన వర్గాలకు చెందిన బాలబాలికల పట్ల ప్రయివేటు యాజమాన్యాలు బాధ్యతను విస్మరిస్తున్నాయి. ఒకటో తరగతిలో అడ్మిషన్లు కల్పించి ఇతర విద్యార్థులతో సమానంగా విద్యాబుద్ధులు నేర్పించడంలో వెనుకడుగు వేస్తున్నాయి. ఎంతోమంది పేద విద్యార్థులు చదువు'కొనలేక'.. ఎక్కడ ఉచితమంటే అక్కడకు పరుగులు తీస్తారు. 2009లో అమలులోకి వచ్చిన విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతేడాదీ ప్రయివేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించి సెక్షన్ 12(1)(సి) ప్రకారం ప్రవేశాలు కల్పించాలి. పేదలకు ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు పూర్తి ఉచితంగా విద్యాబోధన అందించాలి. చట్టమైతే చేశారు గానీ అమలులో అలసత్వం తాండవిస్తోంది. దీనిపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈఏడాది జిల్లా అధికారులు దృష్టి సారించారు. ఈ దఫా కూడా అధికారుల్లో చిత్త శుద్ధి కొరవడిందని, నామమాత్రంగానే ప్రవేశాలు కల్పించారని పలువురు ఆక్షేపిస్తున్నారు. ఎన్‌టిఆర్ జిల్లావ్యాప్తంగా 2023 - 24 విద్యా సంవత్సరంలో కేవలం 970 మందికి మాత్రమే ప్రవేశాలు కల్పించడమే దీనికి నిదర్శనం. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రతి ప్రయివేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలకు కేటాయించాలి. అంటే అనాథలు, వికలాంగులు, హెచ్‌ఐవి ప్రభావిత పిల్లలకు 5శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 4, వార్షిక ఆదాయం (పట్టణ ప్రాంతాల్లో రూ.1.44 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.20 లక్షల్లోపు) తక్కువ ఉన్న బీసీలు, మైనారిటీలు, ఓసీ వర్గాలకు 6 శాతం చొప్పున సీట్లు కేటాయించాలి. వీరికి ప్రవేశాలు కల్పించినందుకు యాజమాన్యాలకు ఫీజులు ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఒక్కో విద్యార్థికి అర్బన్ ప్రాంతాల్లో రూ.8 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.6,500, షెడ్యూల్ ఏరియాల్లో రూ.5,100 చొప్పున ఫీజుల కింద ప్రభుత్వం చెల్లిస్తుంది. జిల్లాలో ఈ చట్టం అమలుపై అధికారుల్లో చిత్తశుద్ధి కొరవడింది. అధికారులు పెద్దగా శ్రద్ధ చూపలేదని, ప్రయివేట్ యాజమాన్యాలతో లాలూచీ పడటంతో అరకొర చేపట్టి చేతులు దులుపుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇవే ప్రయివేట్ పాఠశాలల్లో జనరల్ అడ్మిషన్లు పెద్ద స్థాయిలో జరగడమే దీనికి నిదర్శనమని విమర్శలు ఉన్నాయి.

విద్యా హక్కు చట్టం పక్కాగా అమలు

- వెంకట రంగారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి

జిల్లాలో విద్యా హక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేస్తున్నాం. ఈ చట్ట ప్రకారం ప్రయివేట్ పాఠశాలల్లో కూడా నిరుపేద విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుంది. ప్రతేడాది విద్యార్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తున్నాం. ఎంపికైన విద్యార్థులకు ఉచిత విద్యను తప్పనిసరిగా అందించాలి.

అనుమతులు కొలిక్కి వస్తే...

కర్నూలులో హైకోర్టు...

- కర్నూలుకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కోర్టు అనుమతులు కొలిక్కి వస్తే కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తామని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. కోడుమూరు, పాణ్యం, కర్నూలు నియోజకవర్గాలపై కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆర్థిక మంత్రి బుగ్గన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో పేదలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. కుల, మత, ప్రాంతాలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమం అందించామన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. కర్నూలులోని వన్‌టౌన్ కోసం ప్రత్యేకంగా రూ.130 కోట్లతో ఎస్టీపీ(సువేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్) ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. కర్నూలు నగరానికి కీలకమైన మున్సిపల్ భవనాన్ని రూ.30 కోట్లతో కొత్తగా నిర్మిస్తున్నామన్నారు. కర్నూలుకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా సుంకేసుల నుంచి రూ.80కోట్లతో పైప్ లైన్ ఏర్పాటు చేస్తామన్నారు. జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. హ్యూమన్ రైట్స్, లోకాయుక్త కార్యాలయాలను కర్నూలులో ఏర్పాటు చేశామన్నారు. సిల్వర్ జూబ్లీ, ఎస్‌టిబిసి విద్యాలయాలను రూ.130 కోట్లతో తీర్చిదిద్దుతున్నామన్నారు. వక్కిలేరు మీద బ్రిడ్జి కావాలని పాణ్యం ఎమ్మెల్యే రామ్ భూపాల్ రెడ్డి కోరారన్నారు. రోడ్లు, కెనాళ్లు, నీటి వసతికి పెద్దపీట వేస్తామని తెలిపారు. గూడూరులో మున్సిపల్ ఆఫీస్, ఎమ్మార్వో కార్యాలయ భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తామన్నారు. కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ వినతి మేరకు సలాం ఖాన్ జ్ఞాపకార్థం కర్నూలులో స్థూపాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కర్నూలు నగరంలో కింగ్ మార్కెట్ అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు. రాబోయే 2,3 నెలల్లో తుది కసరత్తు చేపట్టి అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, హఫీజ్ ఖాన్ , జె.సుధాకర్, కర్నూలు మేయర్ బివై.రామయ్య, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, కర్నూలు కమిషనర్ భార్గవ్ తేజ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రైతు భరోసా కింద రూ.122.58 కోట్లు లబ్ధి

- కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకం ద్వారా జిల్లాలోని 2,96,739 మంది రైతులకు రూ.122.58 కోట్లు లబ్ధి చేకూరిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. మంగళవారం రైతు భరోసా ఆర్థిక సాయం నిధుల విడుదల కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, డాక్టర్ జె.సుధాకర్, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ విజయ మనోహరి, డిసిఎంఎస్ ఛైర్మన్ శిరోమణి మద్దయ్య, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్, రైతులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ రైతు భరోసా - పిఎం కిసాన్ పథకం కింద రైతులకు వరుసగా ఐదవ ఏడాది రెండవ విడత నగదును రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఉన్న 2,96,739 మంది రైతు కుటుంబాలకు రూ.122.58 కోట్లు నేరుగా వారి ఖాతాలలోకి జమ చేశామన్నారు. అందులో జిల్లాలో యాజమాన్యపు హక్కులు ఉన్న రైతులు 2,89,141 మంది రైతులకు, ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు ఉన్న 03 మంది రైతులు, 7,306 మంది కౌలు రైతులకు, 289 మంది దేవాదాయ భూములు సాగుదారులకు ఒక్కొక్కరికి రూ.4 వేలు చొప్పున మొత్తం లబ్ధి పొందుతున్న 2,96,739 మంది రైతులకు రూ.122.58 కోట్లు జమ చేశామన్నారు. నూతనంగా రైతు భరోసా పథకం కింద నమోదైన రైతులకు మొదటి, రెండవ విడత (7500+4000-11,500) కలుపుకొని నగదును కూడా ప్రస్తుతం జమ చేయడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకం ద్వారా జిల్లాలోని రైతన్నల ఖాతాల్లోకి వరుసగా ఐదవ ఏడాది రెండవ విడత ఆర్థిక సాయంగా జమైన నగదు వివరాలు నియోజకవర్గాల వారీగా కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఎపిఎంఐపి పిడి ఉమాదేవి, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, పశు సంవర్ధక శాఖ అధికారి రామచంద్రయ్య, ఎల్‌డిఎం రామచంద్రరావు, రైతులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు, అధికారులు

జోరు వాన...

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు నగరంలో మంగళవారం జోరు వాన కురిసింది. సాయంత్రం ఒక్క సారిగా కుండపోత వర్షం పడింది. ఉదయం నుంచి ఉన్న ఎండ వేడిమి నుంచి ప్రజలకు ఉపశమనం లభించింది. మరో వైపు వర్షం ధాటికి ప్రధాన రహదారుల వెంబడి నీళ్లు చేరాయి. రాజ్‌విహార్ కూడలి, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, కృష్ణా నగర్, బళ్లారి చౌరస్తా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వర్షపు నీరు చేరడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షం ధాటికి నగరంలోకి లక్ష్మి నగర్, శ్రీరామ్ నగర్‌లో కాలువలు పొంగి పొరడంతో ప్రధాన వీధుల్లో మోకాలు లోతు నీళ్లు చేరాయి. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లలోకి నీళ్లు చేరాయి. జనజీవనం అస్తవ్యస్తమైంది. రాకపోకలకు ఆటంకం ఏర్పడింది.

హమాలీలకు సమగ్ర చట్టం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి- వెల్దుర్తి

రాష్ట్రవ్యాప్తంగా, అసంఘటిత, హమాలి కార్మికులు రూ.40 కోట్ల మంది పనిచేస్తున్నారని జిడిపిలో వారి వాటా ఐదు శాతం ఉందని, ఆ సంపద తిరిగి కార్మికుల సంక్షేమం కోసం కేటాయించి సమగ్ర చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్‌దేశాయ్ డిమాండ్ చేశారు. వెల్దుర్తి బజారి హమాలి యూనియన్ జనరల్‌బాడీ సమావేశం మంగళవారం చిన్నఏసు అధ్యక్షతన నిర్వహించారు. గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ కార్మిక చట్టాలు మార్పుల వల్ల కార్మిక వర్గానికి తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. సవరించిన చట్టాలను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల హక్కులను పోరాడి సాధించుకోవాలని సూచించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జె. నాగేశ్వరావు మాట్లాడుతూ ఈనెల 15న విజయవాడలో జరుగుతున్న మహా ప్రదర్శన బహిరంగ సభలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు రాజు. సహాయ కార్యదర్శి శివ, హమాలి యూనియన్ నుండి మారెన్న, విదేశీ మళ్ళీ, సత్యం, భక్తుడు, సురేషు, విఆర్ఎ సంఘం నుండి అయ్య స్వామి, విఒఎల సంఘం నుండి సూరి, మద్దిలేటి, గ్రామపంచాయతీ నుండి మధు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

ఎకరాకు రూ.50 వేల పరిహారమివ్వాలి

- 449 కరువు మండలాలుగా ప్రకటించాలి

- సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయడంలో అలసత్వం

- రైతు గర్జన ర్యాలీలో కాంగ్రెస్ నేతలు రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా పంటలు వేసి నష్టపోయిన రైతులకు వెంటనే ఎకరాకు రూ.50,000 పరిహారం చెల్లించాలని సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి, పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 449 మండలాల్లో కరువు పరిస్థితులు ఉన్నందున వాటన్నింటినీ కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్నూలులో రైతు గర్జన ర్యాలీ నిర్వహించారు. కర్నూలు రాజవిహార్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ధర్నా చేశారు. కర్నూలు, నంద్యాల జిల్లాల డిసిసి అధ్యక్షులు బాబురావు, లక్ష్మీనరసింహయాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రఘువీరా రెడ్డి, గిడుగు రుద్రరాజు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో అలసత్వం వహిస్తున్నాయన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన జలయజ్ఞం ప్రాజెక్టులను ఇప్పటివరకు పూర్తి చేసేందుకు రెండు ప్రభుత్వాలు నిధులను కేటాయించడం లేదన్నారు. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించడంలో కూడా ప్రభుత్వం మీనమేసాలు లెక్కించిందన్నారు. కరువు పరిస్థితులు నెలకొనడం ద్వారా రైతులు వేసిన పంటలన్నీ ఎండిపోయాయన్నారు. రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలన్నారు. పశుగ్రాసం కొరత లేకుండా త్వరగా ఇండెంట్ పెట్టి రైతులకు ఉచితంగా అందజేయాలన్నారు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు దృష్టి సారించాలని సూచించారు. లేకపోతే రెండు ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. డిఆర్ఒ మధుసూదన్‌రావుకు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించింది. మాజీ మంత్రి మారెప్ప, కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి, తులసి రెడ్డి, పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, పిసిసి అధికార ప్రతినిధి కరుణాకర్, నగర అధ్యక్షులు జాన్ విల్సన్, నాయకులు బజారన్న, బతుకన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్


ప్రజాశక్తి-పత్తికొండ



వలసలు నివారించి గ్రామాల్లో సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.వీరశేఖర్, కెవి.నారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం పత్తికొండ ఈశ్వర్ రెడ్డి భవన్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో వెనుకబడిన పత్తికొండ మండలంలో చాలా గ్రామాల్లో వలసలను ఆపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి పనులు కల్పించాలన్నారు. కరువు మండలంగా ప్రకటించిన పత్తికొండలో ప్రతి వ్యవసాయ కూలీకి 150 రోజులు పని కల్పించాలన్నారు. గ్రామాల్లో సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించాలన్నారు. ఉపాధి పని కింద పని చేసిన ప్రతికూలికి రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని కోరారు. ఉపాధి పనిచేసే ప్రతి కూలీకి మెడికల్ కిట్లు అందించాలని, పనిప్రదేశంలో తాగునీరు, మజ్జిగ అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దస్తగిరి, పెద్దహుల్తి సురేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ పాల్గొన్నారు.

మైపర్‌లో ఫార్మా రంగంలో ఐటి ఉద్యోగాల పై అవగాహన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్




కర్నూలు నగరంలోని ఎ- క్యాంపు మదర్ తెరిసా ఫార్మసీ కళా శాలలో ఫార్మసీ రంగంలో ఐటి ఉద్యో గాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లా డుతూ ఐటీ రంగంలో ఫార్మసీ విద్యార్థులకు చాలా రకాల ఉద్యోగ అవకాశా లున్నాయన్నారు. వాటికోసం విద్యార్థులు అవగాహన ఏర్పరుచు కోవా లని తెలిపారు. మెయిన్ స్ప్రింగ్స్ సిఇఒ కె. బసప్ప మాట్లాడుతూ ఫార్మసీ వి ద్యార్థు లకు ఉన్న వివిధ రకాల ఐటీ జాబ్స్ గురించి పూర్తిస్థాయిలో అవ గాహన , శిక్షణ కల్పించారు. మై పర్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికు మార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కాసర్ల సురేష్, డాక్టర్ సెహన్నా ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.వేణు పాల్గొన్నారు.

సాయి సుబ్బయ్య రవీంద్రలో సివి రామన్ జయంతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సివి.రామన్ జయంతి సంద ర్భంగా రవీంద్ర ఇంగ్లీషు మీడి యం , టాలెంట్ స్కూలులో కర స్పాండెంట్ పిబివి. సుబ్బయ్య ఆధ్వ ర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. క్విజ్ పోటీలు, వ్యాసరచన, ఒలంపి యాడ్ తదితర పోటీలు నిర్వహించారు. పోటీ పరీక్షలకు ప్రతి విద్యార్థి ఉత్సా హం చూపాలని అన్నారు. విద్యార్థులు సివి రామన్ జీవితాన్ని ఆదర్శంతీసు కోవాలన్నారు. సివిరామన్‌కు విద్యార్థులు, అధ్యాపకులు నివాళులు అర్పించారు.



మాట్లాడుతున్న పిబివి.సుబ్బయ్య

క్యాన్సర్‌పై కర్నూలు మెడికవర్‌లో అవగాహన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : జాతీయ కాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కర్నూలు మెడికవర్ హాపస్పిటల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ చంద్ర శేఖర్ విహారి , మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాఘవేందర్ రెడ్డి , సెంటర్ హెడ్ పి.నీలా రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 7న క్యాన్సర్ రావడాని కారణాలు, లక్షణాలు, నివారణ, చికిత్స గురించి ప్రజలకు అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. లంగ్స్, బ్రెస్ట్, నోటి, గర్భాశయ, కడుపు, అన్నవాహి, లివర్ క్యాన్సర్‌తో ఎంతో మంది బాధపడుతున్నారన్నారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ క్యాన్సర్లను నివారించ వచ్చన్నారు. క్యాన్సర్ అనేది ప్రాణాంతక వ్యాధులలో ఒకటన్నారు. ఆధునిక కాలంలో టెక్నాలజీ అబి. వృద్ధితో క్యాన్సర్ చికిత్సలు మరింత ప్రభావవంతంగా ఉన్నప్పటికీ, మన దేశంలో చాలా మంది ఇప్పటికీ చికిత్స లేకపోవడంతో మరణిస్తున్నారన్నారు. క్యాన్సర్ నివారణ, ముందస్తుగా గుర్తించడంపై అవగాహన కల్పించాలన్నారు. డాక్టర్ చంద్ర శేఖర్ విహారి మాట్లాడుతూ రొటీన్ స్క్రీనింగ్, ముందుగానే గుర్తించడం, తొలి దశలోనే చికిత్స చేయడం ద్వారా క్యాన్సర్ మరణాల్లో దాదాపు మూడింట ఒక వంతును అడ్డుకోవచ్చన్నారు. యుక్త వయసు దాటే లోపే (అంటే 9 నుంచి 25 ఏళ్లలోపు) మహిళలు గర్భాశయ క్యాన్సర్ రాకుండా హెచ్‌పివి వాక్సీన్ తీసుకోవాలి. క్యాన్సర్ రాకుండా జాగ్రత్తల తోపాటు, చికిత్స పద్ధతులను వివరించారు.



సచివాలయాలను తనిఖీ చేసిన డిఎల్‌పిఒ

ప్రజాశక్తి-మద్దికేర

మద్దికేర మండల కేంద్రంలో ఒకటో సచివాలయాన్ని డివిజన్ లెవెల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎం.నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో సిబ్బంది తక్కువగా ఉండడంతో లేని వారి గురించి ఆరా తీశాడు. రిజిస్టర్ మెయింటెనెన్స్, సచివాలయ సిబ్బంది మరింతగా విధులు నిర్వర్తించే విధంగా ప్రోత్సహించాడు. సంక్షేమ పథకాల గురించి ప్రధానంగా ఆరా తీసి తగు సూచనలు చేశారు. మహిళా పోలీస్ తప్పనిసరిగా పాఠశాలలో తనిఖీ చేయాలని, ప్రధానంగా బాల్య వివాహాల గురించి తక్షణమే తెలుసుకొని ఉన్నత అధికారులకు తెలియజేయాలని అన్నారు. గ్రామాల్లో మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపిడిఒ నరసింహమూర్తి, సచివాలయ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

పారా మెడికల్ నర్సింగ్ కోర్సులకు అడ్మిషన్లు

- అమీలియో ఇనిస్టిట్యూట్ ఆఫ్ అలైడ్ హెల్త్ కేర్ సైన్సెస్ చైర్మన్ సరళ, ప్రిన్సిపల్ శాంతి దమయంతి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



అమీలియో ఇనిస్టిట్యూట్ ఆఫ్ అలైడ్ హెల్త్ కేర్ సైన్సెస్‌లో పారా మెడికల్ నర్సింగ్ కోర్సులకు అడ్మిషన్లు జరుగు తున్నా యని కళాశాల చైర్మన్ సరళ, ప్రిన్సిపల్ శాంతిదమయంతి పేర్కొన్నారు. మంగళవారం అమీలియో హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పారామెడికల్, నర్సింగ్‌కళాశాలను నూతనంగా ప్రారంభించామన్నారు. డిఎంపిహెచ్‌ఎ, డిఎంఎల్‌టి, డిఎంఐటి, డిఆర్‌జిఎ, డిఎంఎస్‌టి, డిఎఎన్ఎస్, డిసిఎల్‌టి, డిఆర్‌టిటి, డిఒఎం, డిఒఎ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కోర్సులు చదివినవారికి హెల్త్ కేర్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్, బయో మెడికల్ ఫైన్ ఇమేజింగ్ టెక్నాలజీ, స్కానింగ్, ఎక్స్ రే, అనెస్తీసియ టెక్నీషియన్, డయాలసిస్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, ఇసిజి, రేడియో థెరపి టెక్నీషియన్, ఆప్తమెట్రిక్ అసిస్టెంట్, తదితర ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఇంటర్ చదివి డాక్టర్ కాలేకపోయామనుకునే వారికి వైద్యులకు సహకారంగా ఉండే పారామెడికల్ కోర్సులు అభ్యసించవచ్చన్నారు. ఇంటర్ లో బైపిసి లేదా ఇతర గ్రూపులు, ఒకేషనల్, ఓపెన్ ఇంటర్ పూర్తి చేసిన వారు రెండేళ్ల పారామెడికల్ నర్సింగ్ కోర్సులు చేయుటకు అర్హులన్నారు. ప్రవేశాలు పొందుటకు ఈనెల 10 చివరి తేదీ అన్నారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వర్తిస్తుందన్నారు. మేనేజ్‌మెంట్ కోటాలో ప్రవేశాలు పొందాలను కునే వారికి ఈనెల 17 చివరితేదీ అని అన్నారు. మరిన్ని వివరాలకు 9787010101 నంబర్‌ను సంప్రదించాలన్నారు. సమా వేశంలో ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శైలజ, రమేష్, రాము పాల్గొన్నారు.

నేడు అఖిలపక్ష పార్టీలు, బిసి రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల బిసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయ వంతం చేయాలని జిల్లా టిడిపి అధ్యక్షులు బిటి.నాయుడు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం, జనసేన, సిపిఐ, సిపిఎం, బిజెపి, బిఎస్‌పి, ఆర్‌పియస్‌పి. ప్రజాసంఘాలు, అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల అధ్వర్యంలో కర్నూలు నగరంలోని హోటల్ మౌర్యాయిన్ 8న ఉదయం 10 గంటల నుండి జరుగనున్న బిసి. రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, మాజీ మంత్రి కెయి. ప్రభాకర్, జోనల్ 5 బిసి సెల్ కోఆర్డినేటర్ నర్సింహులు, రాష్ట్ర బిసి.సెల్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, వై.నాగేశ్వరరావు యాదవ్, పిజి. నర్సింహులు యాదవ్, సత్రం రామక్రిష్ణుడు మంగళవారం కర్నూలు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీకి చెందిన బిసి. నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం బిసిలకు ఎనలేని హామీలిచ్చారన్నారు. ఎన్‌రామారావు ఎంతో మంది బిసి నాయకులకు అత్యున్నతమైన పదవులను ఇచ్చి గౌరవించారని తెలిపారు. బిసిల సత్తాచూపేందుకు రేపు జరుగనున్న అఖిలపక్ష పార్టీల, ప్రజాసంఘాల బిసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాని కోరారు.

హైదరాబాద్ యశోదలో అత్యుత్తమ రోబోటిక్ సర్జరీలు

కర్నూలులో ప్రతి రోజు ఒపి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

యశోద హాస్పిటల్స్ వారు అన్ని రుగ్మతలకు అత్యాధునిక పరికరాలతో శస్త్ర చికిత్సలు అందిస్తున్నారన్నారు. అత్యంత అనుభవజ్ఞులైన వైద్యులు ద్వారా సమస్యను పరిశోధిస్తారన్నారు. వ్యాధిని నిర్ధారించి చికిత్స చేస్తారని తెలిపారు. యశోద హాస్పిటల్స్ గ్యాస్ట్రో సర్జన్స్ డాక్టర్ జిఆర్.మల్లికార్జున, డాక్టర్ పి.శివచరన్‌రెడ్డి, డాక్టర్ బి.జగన్ మోహన్ రెడ్డి ప్రజాశక్తితో గ్యాస్ట్రో సంబంధిత వ్యాధులు, చికిత్స గురించి తెలిపారు. వారి మాటల్లో...

జీర్ణవ్యవస్థ పై ప్రభావం చూపే వ్యాధులు ఏవి?

డాక్టర్ జీర్ణశయాంతర ప్రేగులకు సంబంధించిన వ్యాధులు నోటి నుండి పాయువు వరకు ఎక్కడైనా ఉండవచ్చు. పొత్తి కడుపు నొప్పి, పెద్దప్రేగు క్యాన్సర్, కడుపు క్యాన్సర్, కాలేయం లేదా ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ లేదా కణితి, మలబద్ధకం లేదా విరోచనాలు, జీర్ణవ్యవస్థలో రక్తస్రావం, ఆకస్మిక బరువు తగ్గడం, పుండ్లు, హెపటైటిస్, కామెర్లు కాలేయ వ్యాధులు, పూతల, హెర్నియాస్ ఇలా ప్రతి సమస్యకు చికిత్స చేస్తాం.

గ్యాస్ట్రోఎంటరాలజీ సర్జికల్ ప్రక్రియ ఎప్పుడు అవసరం?

డాక్టర్ : సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ మొదట పేషెంట్ వైద్య పరిస్థితిని అంచనా వేస్తారు. నోటి ద్వారా కడుపులోనికి వెళ్లే ఆహారం,ద్రవాన్ని మింగడంలో ఇబ్బందిని ఎదుర్కోవడం, ఛాతీలో తీవ్రమైన నొప్పిని ఉన్నప్పుడు, వాంతిలో రక్తం కనిపించినా, ప్రేగు నియంత్రణలో సమస్య రావడం, రోజూ మలం లీకేజీని ఎదుర్కొన్నపుడు, సాధారణ మలం కాకుండా నీళ్లతో కూడిన మలం క్రమం తప్పకుండా బయటకు వస్తే, మలంలో రక్తం క్రమం తప్పకుండా వచ్చినప్పుడు సర్జరీ అవసరం.

సర్జరీలలోని రకాలు ఏవి....?

డాక్టర్ : మనకు సర్జరీలలో లాపరోస్కోపీ సర్జరీ, ఓపెన్ సర్జరీ, రోబోటిక్ సర్జరీలు ఉంటాయి.

రోబోటిక్ సర్జరీ అంటే ఏమిటి ?

డాక్టర్ : రోబోటిక్ సర్జరీ అనేది రోబోటిక్ చేతికి అమర్చిన చాలా చిన్న సాధనాలను ఉపయోగించి శస్త్రచికిత్స చేసే పద్ధతి. సర్జన్ కంప్యూటర్‌తో రోబోటిక్ చేతిని నియంత్రిస్తాడు. సర్జన్ కంప్యూటర్ స్టేషన్‌లో కూర్చుని రోబోట్ కదలికలను నిర్దేశిస్తాడు. రోబోట్ చేతులకు చిన్న సర్జికల్ టూల్స్ అమర్చబడి ఉంటాయి. ఇందులో చిన్న కోతల ద్వారా శస్త్రచికిత్స చేయవచ్చు.యశోద హాస్పిటల్స్ రోబోటిక్ సర్జరీకి అత్యుత్తమ ఆసుపత్రిగా పరిగణిస్తారు. యశోద హాస్పిటల్స్ లో రోబోటిక్ శస్త్రచికిత్సను యూరాలజీ, గైనకాలజీ, కార్డియాక్, గ్యాస్ట్రోఇంటెస్టినల్ సర్జరీ, బేరియాట్రిక్స్ , పీడియాట్రిక్స్ లో ఉపయోగించబడుతుంది. ప్రోస్టేట్, కిడ్నీ , యూరినరీ బ్లాడర్ క్యాన్సర్ ,చికిత్స కోసం రోబోటిక్ సర్జరీ రోగులకు అత్యంత ప్రయోజనకరంగా ఉందని నిరూపించబడింది. రోబోటిక్ సర్జరీ చికిత్స ఓపెన్ సర్జరీతో పోలిస్తే రోగులకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది.



డాక్టర్ బి.జగన్ మోహన్ రెడ్డి -డాక్టర్ జిఆర్.మల్లికార్జున -డాక్టర్ పి.శివచరన్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు, ఇందుకోసం ప్రతి గ్రామ సచివాలయానికీ రూ.20 లక్షల నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ఇస్వి గ్రామంలో 2వ రోజు 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు ఏ మేరకు ప్రయోజనం చేకూరుతుందో తెలియజేసే బుక్‌లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో గత ప్రభుత్వాలకు, ప్రస్తుత వైసిపి ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని గమనించాలని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకులుగా పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకుని అర్హులందరికీ ప్రయోజనం చేకూర్చేలా నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని చెప్పారు. సర్పంచి శ్యామల, ఎంపిడిఒ గీతావాణి, ఎంపిటిసి సరస్వతి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, వైసిపి సీనియర్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, వైసిపి మండల నాయకులు గురునాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పీర్ సాబ్, ఎపిఒ చంద్రశేఖర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

ప్రజల చెంతకే సేవలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కోసిగి : ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన వెంటనే సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. మంగళవారం కోసిగి సర్పంచి అయ్యమ్మ, ఎంపిడిఒ రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీమోహన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రతి గడపలో జగనన్న అందిస్తున్న నవరత్నాల పథకాల అమలు తీరును ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అధికారుల మధ్యనే సమస్యలను పరిష్కరిస్తూ, త్వరలోనే అందరికీ తాగునీరు అందిస్తామని తెలిపారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

'టౌన్ బ్యాంకు' ఆరు నెలలు పొడగింపు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు టౌన్ బ్యాంకు పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికి, వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డికి టౌన్ బ్యాంకు ఛైర్మన్ రాజశేఖర్, సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం ఆరు నెలలు పొడిగింపుపై టౌన్ బ్యాంకు సిఇఒ ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది ఛైర్మన్ రాజశేఖర్‌కు, పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ బ్యాంకులో ఛైర్మన్ యుకె.రాజశేఖర్‌ను శాలువా, పూలమాలలతో సన్మానించి మిఠాయి తినిపించారు. ఛైర్మన్ మాట్లాడుతూ... బ్యాంకు సిబ్బంది సహకారంతోనే ఇన్ని రోజులు బ్యాంకు అభివృద్ధి పథంలో నడిపించామని తెలిపారు.


ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బ్యాంకు సిబ్బంది

శ్రీమఠానికి వెండి, బంగారు వస్తువులు విరాళం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామి మఠానికి భక్తుల నుంచి వెండి, బంగారం వస్తువులు విరాళం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు చెందిన సంజయ్ ప్రసాద్ అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలిసి రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై మంత్రాలయం వచ్చారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం మేనేజర్ శ్రీనివాసరావును కలిసి 0.175 గ్రాముల వెండి చెంబును, 0.120 గ్రాముల తట్టతో పాటు 24 గ్రాముల 21 లక్ష్మీదేవి బంగారు బిళ్లలు విరాళంగా అందజేశారు.

'డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి'

ప్రజాశక్తి - కోసిగి

డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ద్వారానే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం నాయకులు కోరారు. మంగళవారం మండలంలోని సజ్జలగుడం, జంపాపురం, సాతనూరు, చిన్న బొంపల్లి గ్రామాల్లో సచివాలయం ముందు డప్పు వాయిస్తూ ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయా సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లకు వినతిపత్రం అందజేశారు. సంఘం మండల కార్యదర్శి హనుమంతు, డప్పు కళాకారులు హనుమంతు, ఫిలిప్, ఎల్లప్ప, ముక్కప్ప, చిన్న ఆంజనేయ, పెద్ద ఏసు, చిన్న ఏసు, రాజు, బొజ్జప్ప, ముక్కరన్న, హనుమంతు పాల్గొన్నారు.

15న 'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

సిపిఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర ముగింపు సందర్భంగా ఈనెల 15న విజయవాడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు, మండల కార్యదర్శి కె.లింగన్న కోరారు. మంగళవారం గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపే విధంగా పరిపాలన సాగిస్తోందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. నిరుద్యోగ సమస్య తీవ్రమవుతుంటే పరిష్కారం చూపాల్సిన ప్రధాన మోడీ 'ఛాయ్ అమ్మండి. బజ్జీలు అమ్మండి' అని నిరుద్యోగులను హేళనగా మాట్లాడారని విమర్శించారు. మరోపక్క రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ హామీలను అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేనలు బిజెపికి భజన చేస్తున్నాయని, ప్రజా సమస్యలను విస్మరించి రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. సిపిఎం మండల కార్యదర్శి వర్గసభ్యులు బి.వీరారెడ్డి, మండల నాయకులు రామాంజనేయులు, హనుమంతు రెడ్డి, లక్ష్మన్న, నాయకులు విరుపాక్షి, హుసేని పాల్గొన్నారు.

చిప్పగిరి : ఈనెల 15న విజయవాడలోని ఎంబి స్టేడియంలో జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కెపి.నారాయణ స్వామి ప్రజలను కోరారు. చిప్పగిరిలో ప్రజా రక్షణ భేరి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువు మండలాలకు ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని కోరారు. అలాగే వలసలు వెళ్లకుండా ఉపాధి పనులను చూపించి, పెండింగ్‌లో ఉన్న ఉపాధి వేతనాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆగిపోయిన నగరడోనా రిజర్వాయర్ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు హాజరవుతారని తెలిపారు.


గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

నాణ్యమైన పరీక్షలకు మారుపేరు 'ఆర్బిట్ డయాగ్నోస్టిక్'

ప్రజాశక్తి - ఆదోని

ఆధునిక సదుపాయాలతో రోగికి పరీక్షలు నిర్వహించి స్పష్టమైన వ్యాధి నిర్ధారణకు మారుపేరుగా ఆర్బిట్ డయాగ్నోస్టిక్ సెంటర్ పేరుగాంచింది. పట్టణంలోని ఎస్‌కెడి కాలనీ మూడో రోడ్డులో ఆర్బిట్ సెంటర్ నాలుగేళ్ల క్రితం నెలకొల్పారు. ఈ సెంటర్‌లో అనుభవజ్ఞులైన డాక్టర్లు కెఎస్.విజయ్ (రేడియాలజిస్ట్), డాక్టర్ మధుసూదన్ (పెథాలజిస్ట్), డాక్టర్ నుపూర్ జాజోడియా (రేడియాలజిస్ట్) పర్యవేక్షణలో రోగికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని ఆర్బిట్ డయాగ్నోస్టిక్ సెంటర్ సిఇఒ ఖాజీ అల్తాఫ్ హుస్సేన్, మేనేజర్ సుధాకర్ మంగళవారం తెలిపారు. అల్ట్రా సౌండ్, సిటి స్కాన్, డిజిటల్ ఎక్స్‌రే, ప్రొసీజర్స్, ఈసీజీ, పెథాలజీ పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. ల్యాబ్‌లో మరిన్ని రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అపోలోతో అనుసంధానమై మెరుగైన డయాగ్నోస్టిక్ పరీక్షలు నాణ్యత ప్రమాణాలతో రిజల్ట్ నిర్ధారణ చేయబడుతుందన్నారు. గతంలో ఈ సదుపాయాలు ఆదోనిలో లేకపోవడం వల్ల హైదరాబాద్, కర్నూలు, బెంగళూరు, పుణేకు రోగులు వెళ్లాల్సి ఉండేదని తెలిపారు. ప్రస్తుతం ఆదోనిలోనే ఆర్బిట్ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో పరీక్షలు అందుబాటులో ఉంటూ రోగుల మన్ననలు పొందుతున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు ఎస్‌కెడి కాలనీ మూడో రోడ్డు, సెల్ నెంబర్: 7013579039కు సంప్రదించాలని కోరారు.



బాబును అభినందించిన తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

పెద్దకడబూరు మండలం గంగులపాడు గ్రామానికి చెందిన ఎస్.బాబును టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి రూ.5 వేలు బహుమతిగా అందజేసి అభినందించారు. మంగళవారం ఎమ్మిగనూరులోని ఆయన ఇంటి వద్ద ఎస్.బాబును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి ప్రతిష్టాత్మకంగా చేస్తున్న 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ'ని పెద్దకడబూరు మండలం గంగులపాడు గ్రామంలో క్లస్టర్ -10 ఇన్‌ఛార్జీ బాబురావు అధ్యక్షతన కార్యక్రమాన్ని78 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. అందుకే శాలువా కప్పి సన్మానించి రూ.5 వేలు బహుమతిగా ఇచ్చినట్లు చెప్పారు. ప్రతి క్లస్టర్ పరిధిలోని బూత్ ఇన్‌ఛార్జీలు త్వరగా పూర్తి చేయాలని కోరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జీ బాబు రావు పాల్గొన్నారు.


బాబును అభినందిస్తున్న తిక్కారెడ్డి

'ప్రత్యేక పైపులైన్ వేసి నీటి సౌకర్యం కల్పించండి'

ప్రజాశక్తి - కోసిగి

కోసిగిలోని ఏడో వార్డు, కుమ్మరి వీధిలో ప్రత్యేక పైపులైన్ వేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరారు. మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం'లో భాగంగా వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీ రెడ్డికి, ఇన్‌ఛార్జీ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌కు ఏడో వార్డు సభ్యులు రాముడు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాముడు మాట్లాడారు. వీధిలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కొంతమంది కుళాయి కనెక్షన్ కోసం డిపాజిట్ కట్టినా తాగునీరు రావడం లేదని చెప్పారు. డ్రెయినేజీ, సిసి రోడ్డు సక్రమంగా లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలను పరిష్కరించాలని కోరారు. మురళీ రెడ్డి స్పందిస్తూ... సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏడో వార్డు ప్రజలు నరసింహులు, ఈరన్న, మల్లికార్జున, శాంతమ్మ, రేణుకమ్మ, సరోజమ్మ, నాగవేణి, ఆదెమ్మ, వీరేష్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సమయం ఆసన్నమైంది

- ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆనంద్ చైతన్య మాదిగ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

షెడ్యూల్ కులాల రిజర్వేషన్లలో ఎబిసిడి వర్గీకరణ సాధించుకునే సమయం ఆసన్నమైందని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్సీ కాలనీలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెల 11న హైదరాబాదులో పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు తరలి రావాలని కోరారు. మహాసభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నట్లు తెలిపారు.

ప్రతి వార్డుకూ నిధులు : వైసిపి

ప్రజాశక్తి - ఆదోని

రోడ్లు, డ్రెయినేజీ ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం ముఖ్యమంత్రి జగన్ ప్రతి వార్డుకూ రూ.20 లక్షలు కేటాయిస్తున్నారని మున్సిపల్ ఛైర్మన్ శాంత, వైసిపి నాయకులు జయ మనోజ్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని 14వ వార్డు జారబండ, జోగలకట్ట ప్రాంతాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, రాజేశ్వర్ రెడ్డి, బాలాజీ, సన్నీ, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఇంతియాజ్, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ బాష, వీరప్ప, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, సికిందర్, చలపతి, చిన్న నారి, మంజు రెడ్డి, సుగుణ, జలీల్, బాష, లక్ష్మి ఉన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు జయమనోజ్‌రెడ్డి

క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు : డిఇఒ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

క్రీడల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని డిఇఒ రంగారెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని గవర్నమెంట్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-17 బాలబాలికల ఫుట్ బాల్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర విభాగంలో విన్నర్ జట్టుగా కర్నూలు, రన్నర్‌గా అనంతపురం, మూడో స్థానంలో విజయనగరం జట్లు నిలిచాయి. బాలికల విభాగంలో విన్నర్ కడప, రన్నర్ చిత్తూరు, మూడో స్థానంలో కర్నూలు జట్లు నిలిచాయి. విజేతలకు డిఇఒ రంగారావు, టోర్నమెంట్‌కు సహకరించిన వైఎస్‌సి నాయకులు పాల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు ప్రిన్స్ వహాబ్, వైసిపి నాయకులు విశ్వనాథ్, రమేష్ బహుమతులు ప్రదానం చేశారు. అంతకుముందు విద్యార్థులనుద్దేశించి డిఇఒ రంగారావు మాట్లాడారు. చదువు, క్రీడలు రెండు కళ్ల లాంటివని తెలిపారు. ఎమ్మిగనూరు ప్రాంతం ఫుట్‌బాల్ ఆటకు పుట్టినిల్లు అని, ఈ ప్రాంతం నుంచి ఎంతోమంది రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రీడాకారులు తయారయ్యారని చెప్పారు. అలాగే ఎస్‌జిఎఫ్ పోటీలకు సహకరించిన దాతలకు, కృషి చేసిన పిఇటిలను అభినందించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక జ్ఞాపికలతో పాటు నగదును ప్రిన్స్ వహాబ్ అందజేశారు. జోనల్ సెక్రటరీ జోసెఫ్ లక్ష్మయ్య, కోచ్ మాబుసాబ్, ఎస్‌బిఎఫ్ అబ్జర్వర్, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జీ ప్రిన్స్ పాల్ రుక్మాన్, మాచాని స్కూల్ మాజీ ఎఒ వైకుంఠ వాసు, పిడి, పిఇటిలు శ్రీనివాసులు, మోహన్ రావు, రఘు, వెంకటేష్, హనీఫ్, అస్లాం, కవిరాజు, బసవరాజు, రాజు, ఈరన్న, సృజన కుమారి, నాగేశ్వరి, భవాని, లతీఫ్, నసరుల్లా బైగ్, గోపాల్, సతీష్, దొర్నాల శ్రీనివాసులు, సీనియర్ క్రీడాకారులు నరహరి, కరుణాకర్ రెడ్డి, వేణుగోపాల్, ఓంకార్ పాల్గొన్నారు.


కర్నూలు క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న డిఇఒ

అసంపూర్తిగా ఉన్న జగనన్న కాలనీ తనిఖీ

ప్రజాశక్తి-పెద్దకడబూరు

పెద్దకడబూరులో అసంపూర్తిగా ఉన్న జగనన్న కాలనీలో నిర్మాణాలను మంగళవారం టిడిపి నాయకులు తనిఖీ చేశారు. దళితవాడలో సచివాలయం-2, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలను పరిశీలించారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, నరసింహ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బొగ్గుల నరసన్న, దశరథ రాముడు, నరసన్న, బ్రోకర్ లక్ష్మన్న, తలారి అంజి, మల్లికార్జున, మీసేవ అంజినయ్య, వీరేష్ గౌడ్, మహాదేవ, సుధాకర్, సందీప్, క్రాంతి, రాముడు, ఆశన్న, ఆదామ్, ఇమ్మానుయేలు, సిద్ధార్థ్, మల్లి, లింగన్న, అయ్యప్ప పాల్గొన్నారు.


నిర్మాణాలను పరిశీలిస్తున్న నాయకులు

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.313/2022
శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు ఒకరు. ...వాదులు
-వర్సెస్-
వై.రాజనరసింహరావు. ...ప్రతివాది
ప్రతివాదికి దావా సమన్లు
వై.రాజనరసింహరావు తండ్రి వై.రంగరావు, హిందు, వయస్సు 63 సంవత్సరాలు, ఇంటి.నెం.71/67, రామిరెడ్డి తాతా దేవాలయం దగ్గర, కల్లూరు, కర్నూలు.
పైనెంబరు దావాలో వాదులు, ప్రతివాది అయిన మీపైన దావా షెడ్యూలు ఆస్థిపైన డిక్లరేషన్ కోరుతూ అలాగే రిజిష్టర్ సేల్ డీడ్ రద్దు పరచమని పై కోర్టులో దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 23-11-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అద్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :23-11-2023
యం.డి.వి.జోగయ్యశర్మ,
వాదుల తరపు అద్వకేటు, కర్నూలు.


సమావేశంలో మాట్లాడుతున్న కోట్ల

టిడిపి అధికారంలోకి రావడం ఖాయం

- కేంద్ర మాజీ మంత్రి కోట్ల

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని, అధికారం చేపట్టిన వెంటనే పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కేంద్ర మాజీ మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వేదవతి, గుండ్రేవుల, ఆర్‌డిఎస్ కుడికాలువ, ఎల్‌ఎల్‌సి అండర్ గ్రౌండ్ పైపులైన్ పనులను పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకుంటామని చెప్పారు. మంగళవారం టిడిపి నేత ఆరవీటి సుధాకర్ శెట్టిని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోట్ల క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో తాగునీటి కూడా కటకటగా మారే పరిస్థితి నెలకొందన్నారు. తుంగభద్ర డ్యాంలో 28 టిఎంసిలు, శ్రీశైలం డ్యాంలో 60 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉందని తెలిపారు. అవి 16 రోజులకు మాత్రమే సరిపోతాయని చెప్పారు. జగన్ సర్కారు ఉమ్మడి కర్నూలు జిల్లాలో కేవలం కొన్ని మండలాలను మాత్రమే కరువుగా ప్రకటించిందని తెలిపారు. జిల్లానే కరువుగా ప్రకటించాలని కోరారు. ఎకరాకు రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కరువుతో పేదలు, రైతులు పల్లెలను ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తుంటే.. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు కనీసం గ్రామాల వైపు తొంగి చూసి ధైర్యం చెప్పిన పాపాన పోలేదని మండిపడ్డారు.

నేను పోటీ చేసే స్థానాన్ని అధిష్టానం నిర్ణయిస్తుంది

ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు తాను పోటీ చేసే స్థానాన్ని (ఎంపీగా, ఎమ్మెల్యేగా) చంద్రబాబు, అధిష్టానం నిర్ణయిస్తుందని కోట్ల సమాధానమిచ్చారు. ఎమ్మిగనూరు నియోజకవర్గానికి మొదటి ఎమ్మెల్యేగా తన తండ్రి, కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. టిడిపి నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, కోడుమూరు మాజీ సర్పంచి సిబి.లత, సింగిల్‌విండో మాజీ ఛైర్మన్ మల్కాపురం నాగిరెడ్డి, కదిరికోట ఆదెన్న, వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర సగర (ఉప్పర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, అడ్వకేట్ కెటి.మల్లికార్జున, ఆత్మ మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, టిడిపి నందవరం మండల నాయకులు ముగతి వీరారెడ్డి, మాజీ కౌన్సిలర్లు మాచాని శివ కుమార్, హరిప్రసాద్ రెడ్డి, టిడిపి గోనెగండ్ల మండల నాయకులు టి.ప్రభాకర్ నాయుడు, యూనుస్, గంజహళ్లి లక్ష్మన్న, తెలుగు మహిళా నాయకులు గోకారమ్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉచ్చీరప్ప

దళితులపై దాడులు పెరిగాయి : టిడిపి

ప్రజాశక్తి- దేవనకొండ

వైసిపి ప్రభుత్వంలో దళితులపై దాడులు పతాక స్థాయికి చేరాయని టిడిపి ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు ఉచ్చీరప్ప విమర్శించారు. మంగళవారం ఆయన టిడిపి కార్యాలయంలో మాట్లాడారు. వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ దళితుడైన సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన ఘనత వారికే దక్కుతుందని తెలిపారు. డాక్టర్ సుధాకర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ఆయన మరణానికి కూడా వైసిపి నాయకులు కారణమయ్యారని చెప్పారు. గుంటూరు జిల్లాలో రవికుమార్ అనే వ్యక్తిపై మూత్రం పోసి వైసిపి నాయకులు దాడి చేశారని తెలిపారు. ఇంత జరుగుతున్నా సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 'మా ఎస్సీలు, మా ఎస్టీలు' అని సంబోధిస్తూ వారిని మభ్యపెట్టడం విచారకరమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎస్సీలు, ఎస్టీలు వైసిపి ప్రభుత్వానికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని కోరారు. టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, బడి గింజల రంగన్న, మాదిగ బండ్లయ్య, బంగి రంగన్న, మాజీ సర్పంచి నారాయణ, మాచాపురం వీరన్న, చంద్రశేఖర్ గౌడ్, గోవిందు పాల్గొన్నారు.

కారు, ఆటో ఢీకొని ఒకరు మృతి

ఆస్పరి : మండలంలోని చిగిలి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాట లింగన్న (53) మృతి చెందారు. ఎస్ఐ వరప్రసాద్ వివరాల మేరకు... మంగళవారం ఆస్పరి గ్రామానికి చెందిన బాట లింగన్న, నాగరాజు ఆదోని కమిటీకి వెళ్లి వేరుశనగ బస్తాలను విక్రయించారు. తిరిగి కైరుప్పల గ్రామానికి చెందిన ఆటోలో స్వగ్రామానికి బయలుదేరారు. ఆస్పరి నుంచి వస్తున్న ఎపి 21 టిడబ్ల్యు 8889 గల కారు, ఆదోని నుంచి వస్తున్న ఎపి 39 టిఎక్స్ 8818 గల ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లింగన్న మృతి చెందగా, నాగరాజుకు గాయాలయ్యాయి. మృతునికి భార్య సుజాత, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు.

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.292/2022 ఇన్ ఓ.యస్.నెం.462/2022
శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ...అర్జీదారులు/వాదులు
-వర్సెస్-
వై.రాజనరసింహరావు. ...రెస్పాండెంటు/ప్రతివాది
రెస్పాండెంటుకు నోటీసులు
వై.రాజనరసింహరావు తండ్రి వై.రంగరావు, హిందు,వయస్సు 63 సంవత్సరాలు, ఇంటి.నెం.71/67, రామిరెడ్డి తాతా దేవాలయం దగ్గర, కల్లూరు, కర్నూలు.
పైనెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన డిక్లరేషన్ కోరుతూ అలాగే రిజిష్టర్ సేల్ డీడ్ రద్దు పరచమని అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 23-11-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అద్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :23-11-2023
యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారు పరం అద్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.293/2022 ఇన్ ఓ.యస్.నెం.462/2022
శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ...అర్జీదారులు/వాదులు
-వర్సెస్-
వై.రాజనరసింహరావు. ...రెస్పాండెంటు/ప్రతివాది
రెస్పాండెంటుకు నోటీసులు
వై.రాజనరసింహరావు తండ్రి వై.రంగరావు, హిందు,వయస్సు 63 సంవత్సరాలు, ఇంటి.నెం.71/67, రామిరెడ్డి తాతా దేవాలయం దగ్గర, కల్లూరు, కర్నూలు.
పైనెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన డిక్లరేషన్ కోరుతూ అలాగే రిజిష్టర్ సేల్ డీడ్ రద్దు పరచమని అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 23-11-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అద్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :23-11-2023
యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారు పరం అద్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.294/2022 ఇన్ ఓ.యస్.నెం.462/2022
శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ...అర్జీదారులు/వాదులు
-వర్సెస్-
వై.రాజనరసింహరావు. ...రెస్పాండెంటు/ప్రతివాది
రెస్పాండెంటుకు నోటీసులు
వై.రాజనరసింహరావు తండ్రి వై.రంగరావు, హిందు,వయస్సు 63 సంవత్సరాలు, ఇంటి.నెం.71/67, రామిరెడ్డి తాతా దేవాలయం దగ్గర, కల్లూరు, కర్నూలు.
పైనెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన డిక్లరేషన్ కోరుతూ అలాగే రిజిష్టర్ సేల్ డీడ్ రద్దు పరచమని అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 23-11-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అద్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :23-11-2023
యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారు పరం అద్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.1007/2022
కెనరాబ్యాంక్ రెప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, యస్.యం.ఇ. బ్రాంచ్, కర్నూలు. ...వాది
-ఎదురి-
పి.లలితా వగైరా. ...ప్రతివాదులు
1,2 ప్రతివాదులులకు దావా సమన్లు
1. పి.లలితా భర్త టి.యస్.కిరణ్,అసిస్టెంట్ ప్రొఫెసర్,
2. టి.శేషద్రి కిరణ్ తండ్రి టి.క్రిష్ణమాచార్యులు, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇద్దరి నివాసం.ప్లాటు.నెం.102, సంజయ్ మెడోస్ అపార్టుమెంటు, బృందావన్ నగర్, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు.
పై నెంబరు దావాలో వాది, ప్రతివాదుల నుండి దావా మొత్తం రూ.2,80,316/-లు ఇందుపైన 12% ప్రకారం వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినాడు. ఇందులో 1,2 ప్రతివాదులైన అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 29-11-2023వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
మాలిక్ బాషు షేక్,
వాది పరం అద్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.159/2022 ఇన్ ఓ.యస్.నెం.313/2022
శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ...అర్జీదారులు/వాదులు
-వర్సెస్-
వై.రాజనరసింహరావు. ...రెస్పాండెంటు/ప్రతివాది
రెస్పాండెంటుకు నోటీసులు
వై.రాజనరసింహరావు తండ్రి వై.రంగరావు, హిందు,వయస్సు 63 సంవత్సరాలు, ఇంటి.నెం.71/67, రామిరెడ్డి తాతా దేవాలయం దగ్గర, కల్లూరు, కర్నూలు.
పైనెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన డిక్లరేషన్ కోరుతూ అలాగే రిజిష్టర్ సేల్ డీడ్ రద్దు పరచమని అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 23-11-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అద్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :23-11-2023
యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారు పరం అద్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.149/2022 ఇన్ ఓ.యస్.నెం.313/2022
శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ...అర్జీదారులు/వాదులు
-వర్సెస్-
వై.రాజనరసింహరావు. ...రెస్పాండెంటు/ప్రతివాది
రెస్పాండెంటుకు నోటీసులు
వై.రాజనరసింహరావు తండ్రి వై.రంగరావు, హిందు, వయస్సు 63 సంవత్సరాలు, ఇంటి.నెం.71/67, రామిరెడ్డి తాతా దేవాలయం దగ్గర, కల్లూరు, కర్నూలు.
పైనెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన డిక్లరేషన్ కోరుతూ అలాగే రిజిష్టర్ సేల్ డీడ్ రద్దు పరచమని అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 23-11-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అద్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :23-11-2023
యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారు పరం అద్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.146/2022 ఇన్ ఓ.యస్.నెం.313/2022
శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ...అర్జీదారులు/వాదులు
-వర్సెస్-
వై.రాజనరసింహరావు. ...రెస్పాండెంటు/ప్రతివాది
రెస్పాండెంటుకు నోటీసులు
వై.రాజనరసింహరావు తండ్రి వై.రంగరావు, హిందు,వయస్సు 63 సంవత్సరాలు, ఇంటి.నెం.71/67, రామిరెడ్డి తాతా దేవాలయం దగ్గర, కల్లూరు, కర్నూలు.
పైనెంబరు దావాలో అర్జీదారులు/వాదులు, రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీపైన దావాలో తెలిపిన దావా షెడ్యూలు ఆస్థిపైన డిక్లరేషన్ కోరుతూ అలాగే రిజిష్టర్ సేల్ డీడ్ రద్దు పరచమని అర్జీదాఖలు చేసినారు. ఇందులో రెస్పాండెంటు/ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 23-11-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అద్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :23-11-2023
యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారు పరం అద్వకేటు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.462/2022
శ్రీమతి యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు. ...వాదులు
-వర్సెస్-
వై.రాజనరసింహరావు. ...ప్రతివాది
ప్రతివాదికి దావా సమన్లు
వై.రాజనరసింహరావు తండ్రి వై.రంగరావు, హిందు,వయస్సు 63 సంవత్సరాలు, ఇంటి.నెం.71/67, రామిరెడ్డి తాతా దేవాలయం దగ్గర, కల్లూరు, కర్నూలు.
పైనెంబరు దావాలో వాదులు, ప్రతివాది అయిన మీపైన దావా షెడ్యూలు ఆస్థిపైన డిక్లరేషన్ కోరుతూ అలాగే రిజిష్టర్ సేల్ డీడ్ రద్దు పరచమని పై కోర్టులో దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 23-11-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అద్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :23-11-2023
యం.డి.వి.జోగయ్యశర్మ
వాదుల తరపు అద్వకేటు, కర్నూలు.



మెగా చెక్కును అందజేస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

27, 28న విజయవాడలో మహాధర్నా

- జయప్రదం చేయండి

- కార్మిక, కర్షక, రైతు సంఘాల నేతలు

ప్రజాశక్తి - నంద్యాల

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కర్షక కార్మిక సామాన్య ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 27, 28న విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కార్మిక, కర్షక, రైతు సంఘాల నేతలు కోరారు. ఈ నెల 27, 28 తేదీలలో విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సన్నాహక సమావేశం మంగళవారం నంద్యాల పట్టణంలోని స్థానిక నరసింహయ్య భవనంలో రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, ఐఎఫ్‌టియు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి రమేష్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.నాగరాజు, యేసురత్నం, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి చౌడప్ప, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మార్కు మాట్లాడారు. గత రెండు సంవత్సరాల క్రితం ఢిల్లీలో జరిగిన నల్ల మూడు వ్యవసాయ చట్టాల రద్దు కోసం మహా పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ కొనసాగింపులో భాగంగా బిజెపి విధానాలను ఎండగడుతూ దేశవ్యాప్తంగా ఈనెల 27, 28 తేదీలలో రాష్ట్ర కేంద్రాలలో లక్షలాది మందిగా మహా ధర్నాలు నిర్వహించ బోతున్నామని తెలిపారు. ఈ మహాధర్నాలో సంయుక్త కార్మిక కర్షక సంఘాలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రైతులు పండించిన పంటలన్నింటికీ సమగ్ర ఉత్పత్తి వేయటానికి 50 శాతం కలిపి ఎంఎస్‌పిలను నిర్ణయించి చట్టబద్ధత కల్పించాలని, రైతుల పాలిట శాపంగా మారిన ఎలక్ట్రిసిటీ బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులందరికీ పంట రుణాలు అందించాలని, రైతు రుణ ఉపశమన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించి రైతుల ఆత్మహత్యలను అరికట్టాలని కోరారు. కార్మికులకు నష్టం కలిగిస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, డైలీ వేజ్ ఉద్యోగులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం 200 రోజులు పనులు కల్పించి రోజువారి వేతనం రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను కల్పించాలని, వలస కార్మికుల సమగ్ర విధానాన్ని రూపొందించా లన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని తదితర డిమాండ్లను అమలు కోరుతూ ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. బిజెపి ప్రభుత్వ మతోన్మాత విధానాలను ఖండిస్తూ రాబోయే ఎన్నికల్లో ఓడించే విధంగా ఈ మహా ధర్నా చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మద్దులు, గౌస్, లక్ష్మణ్, బాల వెంకట్, వెంకట లింగం, వ్యకాసం నాయకులు డేవిడ్, రత్నమయ్య, వీరభద్రుడు, రైతు సంఘం జిల్లా నాయకులు రామచంద్రుడు, సుబ్బారాయుడు, గౌడ్, నాయకులు పాల్గొన్నారు.



సంఘీభావం ప్రకటిస్తున్న కార్మిక, కర్షక, రైతు సంఘాల నాయకులు

వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత

- 2,33,969 మంది రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా నగదు జమ

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వరుసగా ఐదో ఎడాది వైఎస్ఆర్ రైతు భరోసా రెండో విడత నగదు రైతులకు నేరుగా జమచేసినట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ తెలిపారు. జిల్లాలో 2 లక్షల 33 వేల 969 మంది రైతులకు రూ.96.68 కోట్లు జమ చేశామన్నారు. మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో జరిగిన బహిరంగ సభ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వరుసగా ఐదవ ఏడాది రెండవ విడతగా వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 53.53 లక్షల మంది రైతన్నలకు రూ 2,204.77 కోట్ల రైతు భరోసా పిఎం కిసాన్ ఆర్థిక సహాయం పంపిణీని బటన్ నొక్కి నేరుగా జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వంగాల భరత్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ మైనార్టీ సలహాదారుడు హబీబుల్లా, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, నంద్యాల మండల అధ్యక్షుడు ప్రభాకర్, ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, ఏంఎస్ఏంఈ డైరెక్టర్ అబ్దుల్ కలామ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, మండల వ్యవసాయ అధికారులు, రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 48,990 మంది రైతులకు రూ.20.36 కోట్లు, బనగానపల్లె 44,488 మందికి రూ.18.29 కోట్లు, డోన్ 37,375 మందికి రూ.15.38 కోట్లు, నందికొట్కూరు 42,302 మందికి రూ.17.49 కోట్లు, నంద్యాల 16,112 మందికి రూ.6.66 కోట్లు, పాణ్యం 15,649 మందికి రూ.6.45 కోట్లు, శ్రీశైలం 29,053 మందికి రూ.12.01 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసి రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క రైతుకు రూ. 4 వేల చొప్పున రైతు భరోసా పిఎం కిసాన్ ఆర్థిక సహాయాన్ని అందిస్తోందన్నారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో 10 వేల మంది కౌలు రైతులకు సిసిఆర్సి కార్డ్స్ పంపిణీ చేశారన్నారు. అనంతరం ముఖ్య అతిధులు రైతులకు రైతు భరోసా, పంట నష్టపోయిన రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తాల మెగా చెక్కును అందచేశారు.

కరువు మండలాల ప్రకటనలో అన్యాయం

- రాష్ట్రం మొత్తం 400 మండలాలను ప్రకటించాలి

- కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.మార్క్

ప్రజాశక్తి - నంద్యాల

కరువు మండలాల ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని కౌలు రైతు సంఘం. జిల్లా అధ్యక్షులు ఎస్.మార్క్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని స్థానిక నరసింహయ్య భవనంలో ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితుల వలన 400 మండలాలల్లో కరువు ఏర్పడిందని చెప్పారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 103 మండలాలు మాత్రమే కరువుగా ప్రకటించిందని అన్నారు. ఇది పూర్తి అన్యాయ మన్నారు. సాగునీరు అందక వందలాది మంది రైతులు వలసలు పోయే పరిస్థితి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవరిస్తుందని విమర్శించారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు టి.రమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజు ప్రాజెక్టుల్లో ఉన్న నీటిపై ఏ మంత్రివర్గ సమావేశంలోనూ మాట్లాడడం లేదన్నారు. రైతులపై కనికరం చూపడం లేదని తెలిపారు. రైతుల నడ్డి విరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. 2011 చట్టం ప్రకారం భూ యజమాని సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చారని, 2019 చట్టం వచ్చాక భూ యజమాని సంబంధంతో కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చారని తెలిపారు. ఒకవైపు సాగునీరు అందక, కెసి కెనాల్ నీళ్ల రాక, మరోవైపు ప్రకృతి వైపరిత్యాల వలన ఎదురుదెబ్బలు తగులుతుంటే రైతులను పట్టించుకునే నాధుడు లేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నేడు కనబడుతుందన్నారు. ఇప్పటికైనా రైతులపై కనికరం చూపి కౌలు రైతులు, రైతులు వలసలు పోకుండా ఆదుకోవాలన్నారు. అన్ని మండలాలను కరరువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.నరసింహులు, సహాయ కార్యదర్శి ఉపాధ్యక్షులు ఏలియా, ఓబులేసు, భాస్కర్, సుగుణమ్మ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు మార్క్

రాబోయే ఎన్నికల్లో

పేదలకు, పెత్తందారులకు మధ్య పోటీ

- చంద్రబాబు కోసమే పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టారు

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పేదలకు, పెత్తందారులకు మధ్య పోటీ జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష అన్నారు. మంగళవారం వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర ఆళ్లగడ్డ పట్టణానికి చేరుకుంది. పట్టనంలోని నాలుగు రోడ్ల కూడలిలో జరిగిన బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలకు వైసిపి ప్రభుత్వంలోనే మంచి జరిగిందని, ప్రజలకు ఓటు వేయాలని అడిగే హక్కు తమకే ఉందన్నారు. 2024లో ప్రజలు మరోసారి ఆశీర్వదించి వైసిపిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాయలసీమ జగనన్న అడ్డా, ఆళ్లగడ్డ గంగుల నాని అడ్డా అని, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డిని ఆళ్లగడ్డలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, వచ్చే ఎన్నికల్లో గంగుల కుటుంబాన్ని ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తారన్నారు. చంద్రబాబు కోసమే పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టారని, టిడిపి ఇబ్బంది పడినప్పుడల్లా పవన్ రోడ్డుపైకి వస్తారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో టిడిపితో, తెలంగాణ ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకున్న ఘనత పవన్ కళ్యాణ్‌దే అన్నారు. ఎవరైనా పార్టీ పెడితే సిఎం కావాలనుకుంటారని, కానీ పక్క వారు సిఎం కావాలని కోరుకునే నాయకులు మనకు అవసరమా అంటూ పవన్ తీరును ఎద్దేవా చేశారు. చంద్రబాబు జైల్లో ఉంటే తనయుడు లోకేష్ ఢిల్లీలో ఉన్నారని, అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు అడ్డదారులు తొక్కు తారని, మాయమాటలు చెబుతారని, వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. మంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్ పాదయాత్ర చేస్తే రాష్ట్రమంతా ఏడారిగా మారుతుందని ఎద్దేవా చేశారు. విజయనగరం ఎంపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో వైఎస్ జగన్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఎపి జల వనరుల శాఖ గౌరవ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డలో బస్సు యాత్ర సందర్భంగా వరుణుడు కరుణించారన్నారు. సాధికారిక బస్సు యాత్రతోనే ఎన్నికల శంఖారావం ప్రారంభమైందన్నారు. ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశంతోనే నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సంక్షేమ ఫలాలు అందేలా చేశామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మంచి మనస్సుతో తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి నరసింహారెడ్డి, విజయ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి, వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, ఆళ్లగడ్డ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, సమాజ సేవకులు ఆజాద్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వరలక్ష్మి, ఎపి జలవనరులశాఖ డైరెక్టర్ కర్రా గిరిజ, హర్షవర్ధన్ రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.



సామాజిక సాధికార యాత్రలో మాట్లాడుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా

2 నెలల్లో 78 ఆటోలు సీజ్

- తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి : ఎస్పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ పరిధులలో 2 నెలల వ్యవధిలో ఇప్పటివరకు పోలీసు అదికారులు సిబ్బంది సహాయంతో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఓవర్ లోడుతో ప్రయాణికులను చేరవేస్తున్న 78 ఆటోలను సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సీజ్ చేసిన ఆటోలను నంద్యాల ఆర్‌టిఒకు అప్పగించినట్లు చెప్పారు. ఆటోలకు రూ.2,39,200 జరిమానా విధించామన్నారు. ఇంకా 39 ఆటోలకు జరిమానా విధించాల్సి ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతూ, ప్రాణనష్టం, గాయపడుతున్నారని చెప్పారు. నంద్యాల టౌన్, జిల్లాలోని రహదారులపై ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించామన్నరు. ఆ ప్రాంతాల్లో ప్రమాద సూచికలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు వాటిని గమనించి ప్రయాణాలు చేయాలన్నారు. క్రాస్ రోడ్ల వద్ద ప్రజలకు అవగాహన కోసం ఏర్పాటు చేసిన సిగ్నల్ బోర్డ్‌లను గమనించాలని చెప్పారు. ఎక్కువగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవడం వలన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన చెందారు. ట్రాఫిక్ నిబంధనల గురించి విద్యార్థి దశ నుండి అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో స్కూళ్లలో, కాలేజీలలో రహదారి ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వేగం వద్దు ప్రాణం ముద్దు అనే విషయాన్ని గ్రహించి సురక్షితంగా గమ్యం చేరాలని ప్రయాణికులకు సూచించారు.

డిగ్రీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - బనగానపల్లె : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఐ స్వర్ణలత దేవి, జంతు శాస్త్రశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. జంతుశాస్త్రం అధ్యాపకుడు డాక్టర్ మహమ్మద్ గౌస్ సెమిస్టరు, పీజీ పరీక్షలకు ఉపయోగపడేలా తయారు చేసి అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కళాశాల ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సక్రమంగా వినియోగించు కుని ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు బాబునాథ్, సూర్య నారాయణ రెడ్డి, రామకృష్ణ, కౌసల్య దేవి, రామన్న, వహీదా, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

'న్యూస్ క్లిక్' ప్రతినిధుల అరెస్టు సరైంది కాదు

- మీడియాపై కేంద్ర నిర్బంధం ఆపాలి

- సిఐటియు, ఎపిడబ్ల్యుజెఎఫ్ నేతలు హెచ్చరిక

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

న్యూస్ క్లిక్ మీడియా ప్రతినిధుల అరెస్టు సరైంది కాదని, మీడియాపై కేంద్రం నిర్బంధం ఆపాలని, మీడియా స్వేచ్ఛను హరించాలని చూస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని సిఐటియు, ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మీడియాపై కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం జరుపుతున్న దాడులకు నిరసిస్తూ మంగళవారం నంద్యాల పట్టణంలోని నూనెపల్లె- కోవెలకుంట్ల జంక్షన్‌లో జీవోని దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు డి.లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.నాగరాజు, అధ్యక్షులు వి.యేసురత్నం, ఎపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు మౌలాలి మాట్లాడారు. న్యూస్ క్లిక్ వెబ్ ఛానల్ యాజమాన్యాన్ని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా, రైతాంగ సమస్యలను ఎత్తిచూపుతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ స్వేచ్ఛగా వార్తలను ప్రచారం చేస్తున్న న్యూస్ క్లిక్ ఎఫ్ ఛానల్‌పై ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆఫీసులపై ఐటి దాడులు నిర్వహించి యాజమాన్యాన్ని భయభ్రాంతులకు గురిచేయడం సరైంది కాదన్నారు. ప్రబీర్ పురకాయస్త, అడ్మినిస్ట్రేట్ మేనేజర్ అభిజిత్ చక్రవర్తిలను మానసికంగా వేధించడం యావత్ భారతదేశం గమనిస్తుందని, మీడియా రంగంపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. న్యూస్‌క్లిక్ ప్రతినిధులు, 16 మంది పాత్రికేయులపై ఉపా చట్టం కింద కేసులు బనాయించారని, ఇది తీవ్ర అన్యాయమన్నారు. దేశంలో మీడియా స్వేచ్ఛ మరింత దిగజారిందన్నారు. 180 దేశాలలో భారతదేశం మీడియా స్వేచ్ఛలో 161 స్థానంలో ఉందన్నారు. వీరు చేసిన నేరమంతా గత సంవత్సరం జరిగిన రైతు ఉద్యమాన్ని ప్రపంచానికి తెలియజేయడమేనని అన్నారు. న్యూస్‌క్లిక్‌పై ఆగడాలను ఆపకపోతే ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి కె.మహమ్మద్ గౌస్, కోశాధికారి వెంకట లింగం, ఎపిడబ్ల్యూజెఎఫ్ పట్టణ కార్యదర్శి జగన్ మోహన్ ఉపాధ్యక్షులు జాషువ, సహాయ కార్యదర్శి ఇక్బాల్, నాయకులు శ్రీనివాస్, రాజేష్, హరీష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు



ప్రత్యేక అవసరాల పిల్లలకు ఆటల పోటీలు

- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని ఎస్‌పిజి మైదానంలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 6 నుండి 18 సంవత్సరాల లోపు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు జిల్లా స్థాయి ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ మంగళవారం ప్రారంభించారు. అంతకు ముందు ఆటల పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు స్పోర్ట్స్ టీ షర్టులను, ఐదవ తరగతి నుండి పదవ తరగతి హియరింగ్ ఎంపైర్మెంట్, బ్లైండ్ విద్యార్థులకు ట్యాబ్‌లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఆటల పోటీలలో బోసి బాల్, ట్రై సైకిల్ రేస్, పరుగు పందెం, త్రోబాల్, అంధ విద్యార్థులకు, సెలబ్రెల్ పాలసీ పిల్లలకు స్లో వాకింగ్, త్రోబాల్ పోటీలను నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను కలెక్టర్ ప్రదానం చేశారు. జిల్లా సహిత విద్య సమన్వయకర్త కె.రఘురామిరెడ్డి హాజరై ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి, ఎక్స్ అఫీషియో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ట్యాబులు అందజేస్తున్న జిల్లా కలెక్టర్, డిఇఒ

బాణసంచా దుకాణాలకు అనుమతి తప్పనిసరి : ఎస్‌పి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

దీపావళి బాణసంచా తయారీ కేంద్రాలు, నిల్వ చేసే గోడౌన్స్, విక్రయించే దుకాణాలకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి ఉండాలని, నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి హెచ్చరించారు. రాబోయే దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఒక ప్రకటనను విడుదల చేశారు. గతంలో వివిధ ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని బాణాసంచా నిల్వ చేసే గోడౌన్ నిర్వాహకులు, తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. బాణసంచా సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు. వాటిలో విధులు నిర్వహించే వారికి అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాలు అధికారులు సూచించిన ప్రదేశంలోనే ఏర్పాటు చేసుకోవాలన్నారు. జనావాసాలకు, హాస్పిటల్స్‌కు దూరంగా విక్రయాలు జరగాలన్నారు. ప్రతి దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలిండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. 18 సంవత్సరాలలోపు పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. లైసెన్సులు లేకుండా ఎవరైనా మందుగుండు సామగ్రి తయారుచేసినా, నిల్వ చేసినా, విక్రయించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. జిల్లాలోని పోలీస్ అధికారులు వారి పరిధిలో ఏర్పాటు చేసిన బాణసంచా తయారీ కేంద్రాలను, విక్రయ దుకాణాలను, నిల్వ ఉంచిన గోదాములను సందర్శించి అన్ని తనిఖీ చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా సామగ్రి అక్రమ విక్రయాలు, నిల్వల సమాచారం ఉంటే డయల్ 100, 112 లేదా నంద్యాల జిల్లా పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 91549 87020కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

రాష్ట్రంలో వైసిపి అవినీతి పాలన : టిడిపి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : రాష్ట్రంలో వైసిపి అవినీతి పాలన రాజ్యమేలుతోందని టిడిపి నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని కోటకందుకూరు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, టిడిపి నాయకులు ఆర్ల నాగ శ్రీనివాసులు, కాంట్రాక్టర్ నన్నే బై గారి జిలానీలు ఇంటింటికి తిరిగి బాబు భవిష్యత్‌కి గ్యారెంటీ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ ఇవ్వండని ప్రజలను మోసం చేసి నట్టేట ముంచేశారన్నారు. రాష్ట్రంలో సైకో పాలన పారద్రోలి చంద్రబాబు నాయుడును వచ్చే ఎన్నికల్లో గెలిపించుకుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రంలో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రంలో డ్రోన్ కెమెరా టెక్నీషియన్, డేటా ఎంట్రీ అపరేటర్ కోర్సులపై ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మి, ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి పివి ప్రతాప్ రెడ్డిలు మంగళవారం తెలిపారు. వారు మాట్లాడుతూ ఎపి నైపుణ్య అభివృద్ధి సంస్థ కృషి విజ్ఞాన కేంద్రంలో ఆధ్వర్యంలో స్కిల్ హబ్‌లో డ్రోన్ కెమెరా టెక్నీషియన్ కోర్సుకు సంబంధించి మూడు నెలలు, డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు నాలుగు నెలలు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. పై కోర్సులపై ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 14వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్ పాసై 18 నుండి 30 సంవత్సరాల లోపు అర్హులని, వివరాలకు 6303244165 నంబర్ సంప్రదించాలన్నారు.

9న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 9న గురువారం మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగే మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని సూచించారు.


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఫజల్ రెహమాన్

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి -ప్యాపిలి

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఫజల్ రెహమాన్ ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ స్వరూపారాణి అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి శ్రీరామ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై సర్పం చులు, ఎంపిటిసిలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ సంవత్సరం ప్యాపిలి మండలం కరువుతో అల్లాడుతున్న రైతులకు కరువు మండల కాకపోవడం బాధాకరమన్నారు. కరువు నివేదిక అయితే పంపించామని రెండవ లిస్ట్‌లో కరువు మండలంగా ప్రకటించే అవకాశం ఉందని ఏఓ రాజేష్ పేర్కొన్నారు. కరువు మండలం కాకపోవడానికి కారణం శాటిలైట్ ప్యారా మీటర్లో గ్రీన్ గ కనపడడం వల్ల కరువు మండల ప్రకటించలేదని వ్యవసాయ అధికారి తెలిపారు. తదితర సమస్యపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి బాలకృష్ణ, ఈవో శివ కుమార్ గౌడ్, పిఆర్ఏఈ ప్రభాకర్ రెడ్డి, ఏఓ రాజేష్, హెచ్ఓ కల్యాణి, ఏపీఓ రమణ, కరెంటు ఏఈ వినయ్,రసూల్, ఎంపిటిసిలు సర్పంచులు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి 'పల్లెకు పోదాం'

ప్రజాశక్తి - కొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో మేరీ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారు లు గ్రామస్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొని గ్రామసభలు నిర్వహించి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామసభలో గ్రామస్తులకు ఇప్పటివరకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించడం జరుగుతుందన్నారు. మండలంలో ఈనెల 9 దుద్యాల, 10 నందికుంట, 14 గోకవరం, 15 గువ్వలకుంట్ల, 16 కొక్కెరంచ, 17 కొత్తపల్లి, 20 ముసలమడుగు, 21 పెద్ద గుమ్మడాపురం, పెద్ద గుమ్మడాపురం, 22 శివపురం, 23 ఎర్రమఠం గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహిసుక్తున్నట్లు అధికారులు తెలిపారు. **నందికొట్కూరు:** నందికొట్కూరు మండల పరిధిలోని తొమ్మిది నుండి పల్లెకి పోదాం కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో శోభారాణి తెలిపారు. 9వ తేదీ బొల్లవరం గ్రామంలో ప్రారంభమ వుతుందని, 23న మల్యాల గ్రామంలో ముగుస్తుందని తెలిపారు. సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొనాలని కోరారు.

బైక్ పైనుంచి పడి వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరంలోని పాత పోస్ట్ ఆఫీస్ దగ్గర మోటార్ సైకిల్ అదుపుతప్పి కింద పడడంతో గురు మోహన్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన గురుమోహన్ మోటార్ సైకిల్‌పై వస్తుండగా ఎదురుగా ఆవు అడ్డం రావడంతో అదుపుతప్పి కింద పడ్డాడు. గాయపడిన అతన్ని 108 వాహనం ద్వారా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వైసిపిలోనే బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలకు గౌరవం

- చంద్రబాబు రాష్ట్రాన్ని పాలించడానికి అనర్హుడు
- చేసిన అభివృద్ధి చెప్పేందుకే బస్సు యాత్ర
- ఉప ముఖ్యమంత్రులు అంజాద్ బాషా, నారాయణ స్వామి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలకు సమాజంలో సముచిత గౌరవం కల్పించిన నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఉప ముఖ్యమంత్రులు అంజాద్ భాష, నారాయణస్వామిలు అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డలో సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో పాత్రికేయుల సమావేశం జరిగింది. ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమలో సామాజిక సాధికార యాత్రకు జనం నీరాజనాలు పలుకుతున్నారన్నారు. సింహ భాగంలో నవరత్నాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు దక్కాయన్నారు. ఉప ముఖ్యమంత్రులుగా, రాజ్యసభ సభ్యులుగా, ఎమ్మెల్యేలుగా ఎక్కువ శాతం దామాషా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకు రావడమే సామాజిక సాధికార బస్సు యాత్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. టిడిపి 14 సంవత్సరాలుగా బీసీల పార్టీ అని చెప్పుకుందే గాని వారికి న్యాయం చేయలేదన్నారు. ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ ఎన్టీఆర్ నుంచి పార్టీ లాక్కున్న ఘనత చంద్రబాబుదన్నారు. చంద్రబాబు వెంట ఉండేది మోసగాళ్లు, అవినీతిపరులని విమర్శించారు. చంద్రబాబు రాష్ట్రాన్ని పాలించడానికి అనర్హుడని, వ్యాధిగ్రస్తుడని మానవతా దృక్పథంతో బెయిల్ మంజూరు చేశారన్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిలను ప్రజలు నేరుగా ఎన్నుకునేలా విధానం రావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాత్రికేయులకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. విజయనగరం ఎంపీ బెల్లాల చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి, ఎపి జల వనరుల శాఖ గౌరవ సలహాదారులు గంగుల ప్రభాకరరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి నరసింహారెడ్డి, విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి, వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, ఆళ్లగడ్డ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వరలక్ష్మి, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, రాష్ట్ర జల వనరుల శాఖ డైరెక్టర్ కర్రా గిరిజ, హర్షవర్ధన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూరు

అసమానతలు లేని అభివృద్ధి జరగాలని చేపట్టిన ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర ముగింపు సందర్భంగా ఈనెల 15న విజయవాడలో జరిగే భారీ బహిరంగ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ రణధీర్ కోరారు. మంగళవారం పట్టణంలోని సుదర్శన వర్మ భవన్‌లో చలో విజయవాడ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయని, నిత్యవసర వస్తు ధరలు పెంచి భారాలు ప్రజలపై భారాలు మోపుతున్నాయని విమర్శించారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమం లో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, షైక్ ఇస్మాయిల్, నాయకులు పాల శివుడు, గణపతి, తుమ్మలూరు శివకుమార్, మహమ్మద్, దేవకుమార్, తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు : పోస్టులను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

బండి ఆత్మకూర్: బండి ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రజా రక్షణ భేరి వాల్ పోస్టర్లను సిపిఎం సీనియర్ నాయకులు రామచంద్రుడు, సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, రాజు తదితరులు విడుదల చేశారు. విజయవాడలో జరిగే బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.


ప్రజారక్షణ భేరి వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న సిపిఎం నేతలు

కరువు మండలాల ప్రకటన కంటి తుడుపు చర్య

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెరెడ్డి తులసి రెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాష్ట్రంలో కరువు మండలాల ప్రకటన కంటి తుడుపు చర్య అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెరెడ్డి తులసి రెడ్డి విమర్శించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిహెచ్ పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 685 మండలాలకు గాను 449 మండలాలలో తక్కువ వర్షపాతం నమోదయిందన్నారు. ఖరీఫ్‌లో 40 శాతం సాగు భూమిలో పంటలు వేయలేదని, పంటలు వేసినా మిగతా 60 శాతం భూమిలో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులు లేక ప్రజలు వలస బాట పట్టారని చెప్పారు. కొన్ని చోట్ల అప్పుడే పశుగ్రాసం కొరత ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కంటితుడుపు చర్యగా రాష్ట్రంలో కేవలం 7 జిల్లాలలో 103 మండలాలనే కరువుగా ప్రకటించిదన్నారు ప్రకటించిన మండలాలలో కూడా ఇంతవరకు కరువు సహాయక చర్యలు చేపట్టలేదన్నారు. కరువు మండలాలలో పర్యటించి పున పరిశీలన జరిపి 18 జిల్లాలలో 449 మండలాలను కరువుగా ప్రకటిం చాలని, యుద్ధ ప్రాతిపదికన కరువు సహాయక చర్యలు చేపట్టాలని, పెద్ద ఎత్తున ఉపాధి పనులు ప్రారంభించి వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు పుల్లయ్య, నంద్యాల జిల్లా యూత్ ప్రెసిడెంట్ సికిందర్ భట్, ఉత్తనబి, సుబ్బరాయుడు, వినయ్, పుల్లయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తులసి రెడ్డి

మల్లన్నను దర్శించుకున్న మంత్రి నాగార్జున

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను మంగళ వారం నాడు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మంత్రి మేరుగ నాగార్జున దేవస్థానం అతిథి గృహం వద్దకు చేరుకోగా ఆలయ అధికారులు రెవెన్యూ అధికారులు పోలీసులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ఆలయ రాజగోపరమైన కృష్ణదేవరాయ గోపురం వద్దకు చేరుకోగా దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ చక్రపాణి రెడ్డి, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెద్దిరాజు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఉప దేవాలయాల ప్రధాన అర్చకులు వేద పండితులు సంప్రదాయ మద్దతుగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు.



స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి


గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

కొత్త ముచ్చుమర్రిలో గడపగడపకు..

ప్రజాశక్తి -పగిడ్యాల

మండలంలోని కొత్త ముచ్చుమర్రి గ్రామంలో నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపట్టాలని ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. గతంలో కంటే చార్జీలు అధికంగా వస్తున్నాయని ఎందుకు అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడారు. అధికారులు గ్రామ అభివృద్ధి పనుల కోసం తక్షణమే నివేదిక తయారుచేసి పంపించాలన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి అన్నం తిని రుచి చూశారు. కేంద్రంలో పిల్లల విద్య సామర్థ్యాన్ని పరిశీలించారు. నందికొట్కూరు నియోజవర్గ పరిధిలో 156 గ్రామాలు 86 గ్రామ సచివాలయాలు 156 రోజులలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి కొత్త ముచ్చుమరి గ్రామంతో ముగిసింది. రాష్ట్రంలో ఏ ఒక్క ఎమ్మెల్యే చేయలేని కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆర్థర్ గడపగడప కార్యక్రమాన్ని చేసిన మొదటి ఎమ్మెల్యే కావడం ఎంతో అభినందనీయమని అధికారులు, ప్రజా ప్రతి నిధులు ఎమ్మెల్యేను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి గారి రమాదేవి, జడ్పిటిసి పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, వైసిపి నాయకులు కాటం రమేష్ రెడ్డి, కాటం ప్రభాకర్ రెడ్డి, కాటం మురళీధర్ రెడ్డి, వెంకటరమణ, తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ వెంకటరమణ, ఎంఈఓ సుభాన్, ఏపీవో మద్దిలేటి, ఏపీఎం శ్రీనివాసులు, ఎస్సై నాగార్జున పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపిపి పుట్టినరోజు వేడుకలు



ప్రజాశక్తి-డోన్

డోన్ మండల అధ్యక్షుడు రేగటి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు సట్టి రాజశేఖర్, కౌన్సిలర్ నాగేంద్ర, సీనియర్ వైసిపి నాయకులు అడ్వకేట్ కురుమట్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు. రేగటి రాజశేఖర్‌రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలి, ఎంపిపి పదవిని విజయవంతంగా నిర్వర్తించి భవిష్యత్తులో మరిన్ని పదవులను ఆయన అదిరోహించాలని ఆకాంక్షించారు.


మాట్లాడుతున్న ఎస్ఐ జి. అశోక్, చిత్రంలో ఎంపిడిఒ గోపికృష్ణ

మహిళా పోలీసులు నేరాల నియంత్రణకు కృషి చేయాలి

ప్రజాశక్తి - పాములపాడు

గ్రామాలలో నేరాల నియంత్రణ కొరకు మహిళా పోలీసులు కృషి చేయాలని పాములపాడు ఎస్సై జి అశోక్ సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో గోపికృష్ణ అధ్యక్షన మహిళా పోలీసులతో సమావేశం ఏర్పాటు చేసి ఎంపీడీవో గోపికృష్ణ, ఎస్సై అశోక్ పలు సూచనలు చేశారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా ఎప్పటికప్పుడు సమాచా రాన్ని పోలీస్ స్టేషన్‌కు ఇవ్వాలన్నారు. గ్రామాలలో ఎవ్వరైనా దాతలు ముందుకొస్తే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు. చట్టాలపైన గ్రామ ప్రజలకు మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించి, గ్రామీణ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను స్టేషన్‌కు వెంటనే తీసుకురావాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాడిపడినట్లయితే శాంతిభద్రతలను విఘాతం కలిగించినట్లయితే స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈనెల తొమ్మిదో తేదీన దిశ యాప్ గ్రామాలలో ప్రతి మొబైల్ ఉన్నవారికి ఇన్‌స్టాల్ చేపించాలన్నారు. గ్రామ పోలీసులుగా అంకితభావంతో పనిచేసి నేరాల నియంత్రణకు కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి శ్రీనివాసులు నాయుడు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో లస్కర్ మృతి

ప్రజాశక్తి - పగిడ్యాల

లస్కర్‌గా నీటిపారుదల శాఖలో విధులు నిర్వహిస్తున్న కురుమన్న (51) అనారోగ్యంతో మంగళవారం పగిడ్యాలలో మృతి చెందారు. పగిడ్యాల గ్రామానికి చెందిన కురుమన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతూ ఈనెల 7వ తేదీన చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. చికిత్స పొందుతూ సోమవారం 11 గంటల సమయంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, బాపిరెడ్డి, మద్దిలేటి రెడ్డి, భాస్కర్ రెడ్డి కురుమన్న మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.


కురుమన్న మృతదేహానికి నివాళులర్పిస్తున్న జడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి

టిడిపిలోకి 100 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరులో మున్సిపాలిటీలో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. త్యాగరాజు కాలనీకి చెందిన సుమారు 100 కుటుం బాలు ఆ పార్టీని వీడి మంగళవారం నాడు మేడం శ్రీనివాస యాదవ్, పెరుమాళ్ళ డేవిడ్‌ల ఆధ్వర్యంలో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి బుడ్డా రాజశేఖర రెడ్డి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకి నియోజకవర్గంలోని వైయస్సార్ పార్టీకి చెందినవారు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారన్నారు. నేటి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను చూసి ఈ ప్రభుత్వంలో తమ జీవితాలు బాగుపడవని ఆలోచనలతోటే వైసిపి పార్టీకి చెందినవారు ఆ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరుతున్నారన్నారు. తెలుగు దేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తను తమ కుటుంబ సభ్యులుగా భావిస్తామని పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష, కార్య దర్శులు జట్టి వేణుగోపాల్, అబ్దుల్లాపురం బాష, మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కరీముల్లా, రవి ప్రసాద్, నాగూర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు : తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

వెలుగోడు : నియోజకవర్గానికి ఉన్న ఎమ్మెల్యే ఏ ప్రాంతానికి చెందిన వ్యక్తో ఇక్కడ వున్న మీలో ఏ ఒక్కరికి అయిన తెలుసా అని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో సిపి నగర్ ప్రాంతంలో నిర్వహించిన టిడిపి ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు అందిస్తూనే ప్రజలపై భారాలు మోపుతున్నారని అన్నారు. సిపి నగర్‌లో రోడ్లు టిడిపి హయాంలో వేశారని కాని సైడ్ కాలువలు ఇంతవరకు వేయలేదని గుర్తు చేశారు. ఏవైనా సమస్యలు వున్నాయని అడిగే వారిపైన కేసులు పెడుతున్నారని అన్నారు. టిడిపి మేనిఫెస్టో పైన అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కలాం, రజాక్, మోమిన్ రసూల్, డాక్టర్ జాకీర్ హిదాయత్, ఖలీలుల్లా ఖాన్ పాల్గొన్నారు.

మహనీయుడు సివి రామన్

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణం, పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన సర్‌సివి.రామన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, వెంకట రమణ మాట్లాడుతూ చంద్రశేఖర వెంకటరామన్ తమిళనాడులోని తిరుచిరాపల్లి లో 1988లో జన్మించి, 12వ ఏటనే మెట్రిక్యులేషన్ పూర్తి చేసి,18వ ఏటనే కాంతికి సంబంధించిన వ్యాసం ప్రచురించారు. ఆతర్వాత కాంతి విక్షేపణంపై పరిశోధన చేశాడు. సముద్రపు నీటిపై సూర్యకాంతి పడినపుడు ఆకాంతిలోని నీలం రంగు ఎక్కువగా పరిక్షేపం చెంది మన కంటిని చేరడం వల్ల సముద్రం నీలంగా కనిపిస్తుందని నిరూపించారన్నారు. ఇదే రామన్ ఎఫెక్ట్ ఫలితం దీని ఫలితంగా 1930లో నోబెల్ బహుమతి పొందిన తొలి శాస్త్రవేత్త గా గుర్తింపు వచ్చిందన్నారు. 1954లో భారత ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్నతో సత్కరించిందని తెలిపారు. రామన్ పరిశోధన ఫలితంగా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, సుబ్బారెడ్డి, వెంకట లక్ష్మీ, రాధ, అనంత శ్రీనివాసులు, అల్లిపీరా, ఎస్తేరమ్మ, భూకాంత రెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, శివన్న, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, ప్రసాద్, మహేష్, అల్లిపీరా తదితరులు పాల్గొన్నారు.


సివి రామన్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

కరువు మండలాలుగా ప్రకటించకపోతే బుగ్గనను ఓడిస్తాం : సిపిఐ

డోన్-ప్రజాశక్తి

డోన్, ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించకపోతే వచ్చే ఎన్నికల్లో బుగ్గన రాజారెడ్డిని ఓడిస్తామని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు హెచ్చరించారు. మంగళవారం డోన్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి పులి శేఖర్ అధ్యక్షతన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎప్పుడూ లేని విధంగా జిల్లాలో కరువు చాయలు అలుముకున్నాయన్నారు. అన్ని రకాల పంటలు పూర్తిగా చేతికి రాలేదన్నారు. డోన్ 24 వేల హెక్టార్లు, 21 వేల హెక్టార్లు పంటలు సాగు చేశారన్నారు. దీంతో రైతులకు పెట్టిన పెట్టుబడులు రాక ఇప్పటికే వలస బాట పట్టారన్నారు. వ్యవసాయ అధికారులు కరువు మండలాలను ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నివేదిక పంపితే... రాష్ట్ర ప్రభుత్వ కేవలం కొన్ని మండలాలని కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకుందన్నారు. ఎక్కువ నష్టపోయిన మండలాల్లో కరువు ప్రకటించకపోవడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈనెల 20 లోపల డోన్, ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని బుగ్గనను డిమాండ్ చేశారు. లేకపోతే రైతుతో కలిసివచ్చే పార్టీ లను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉదతం చేస్తామన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సుంకయ్య తదితరులు మాట్లాడారు.


మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

నేటి బందుకు సీపీఐ సంపూర్ణ మద్దతు : విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఎఐవైఎఫ్ తో పాటు వివిధ విద్యార్థి, యువజన సంఘాలు తలపెట్టిన బందుకు సిపిఐ పార్టీ మద్దతు ఇచ్చినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు తెలిపారు.

టిడిపి నేతలనే చేర్చుకొని వైసిపి నాయకులుగా చిత్రీకరిస్తున్నారు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని సంత జూటూరు గ్రామంలో ఈనెల 2వ తేదీన మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సంత జుటూరు గ్రామానికి టిడిపి నేతలను చేర్చుకొని వైసిపి నాయకులు చేరినట్లు టిడిపి నాయకులు ప్రకటిస్తున్నారని వైసిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం సంత జూటూరులోని వైసిపి కార్యాలయంలో వైసిపి నాయకులు కొంగీస శివశంకర్, బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ దేశు వెంకట్రాంరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ మూడు నెల పుల్లారెడ్డి, పరమటూరు సహకార సంఘం అధ్యక్షులు బూర్గం శివలింగం మాట్లాడారు. గత సర్పంచ్ ఎన్నికలలో వైసిపి నుండి టిడిపిలోకి చేరిన వెలగల తిరుపాల్ యాదవ్ వారి అనుచరులు తెలుగుదేశం పార్టీకి పనిచేయడం జరిగిందని తెలియజేశారు. గ్రామంలో అభివృద్ధి గురించి మాట్లాడితే సంత జూటూరు గ్రామానికి సంబంధించిన ప్రతి కుటుంబము వైసిపి ప్రభుత్వంలో లబ్ధి పొందడం జరిగిందని, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 67.86. కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. సంత జుటూరు గ్రామంలో వైసిపి కంచుకోటగా ఉందని రాబోయే ఎన్నికల్లో గ్రామంలో అత్యధిక మెజార్టీ తీసుకొస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రెండవ కారు పంటకు తెలుగుగంగ కాల్వ కింద సాగునీరు గురించి మాట్లాడడం రైతులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యానించడం తగదన్నారు. గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు వైసిపిలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారి సొంత గ్రామమైన వేల్పనూరులో 100 పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అభివృద్ధి చేయడం జరుగుతుం దని, త్వరలోనే సకల సదుపాయాలతో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారన్నారు. సంత జూటూరులో వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరలేదని, తెలుగుదేశం పార్టీ అనుచరులకు మాత్రమే కండువాలు కప్పడం హాస్యాస్పదంగా ఉందని వారు విమర్శించారు. టిడిపి నాయకులు ఎప్ప టికైనా నిజాలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అశోక్ రెడ్డి, భూమా రఘు నాథరెడ్డి బుసిరెడ్డి పుల్లారెడ్డి బారెడ్డి రామకృ ష్ణారెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

ఓపెన్ స్కూల్ విద్య వరం

- చైర్మన్ కానాల నాగలక్ష్మి దేవి

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఓపెన్ స్కూల్ పదవతరగతి, ఇంటర్మీడయట్ కోర్స్‌లలో దూరవిద్య వరం లాంటిదని భాగ్యోదయ హైస్కూల్ చైర్మన్ కానాల నాగలక్ష్మీదేవి అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ అతితక్కువ ఫీజుతో ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 10 వరకు అవకాశం ఉందన్నారు. ప్రతి రెండవ శనివారం, ప్రతి ఆదివారం స్కూల్‌లో క్లాసులు నిర్వహించడం జరుగుతుం దన్నారు. పూర్తి వివరాలకు స్కూల్ వేళల్లో లేదా 9394239596ను సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

